

విఆర్ఎల పోరు దీక్ష



కొత్తచెరువులో నిరసన తెలుపుతున్న విఆర్ఎలు

సమస్యల పరిష్కారం కోరుతూ విఆర్ఎలు నిరసన బాట పట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆయా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట రిలేదీక్షలను ప్రారంభించారు. ఆయా కార్యాలయాల వద్ద అధికారులను కలిసి వినతిపత్రాలను అందజేశారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు ప్రభుత్వం పే స్కేల్‌ను అమలు చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విఆర్ఎలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. మరణించిన విఆర్ఎల కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలన్నారు. అర్హులందరికీ ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. వీటితో పాటు ఎన్నిక ముందు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని రిలేదీక్షల్లో నాయకులు డిమాండ్ చేశారు.

వార్త 6లో

హామీలు నెరవేర్చకుండా..

చెవిలో పూలు పెట్టారు..!

◆ ముఖ్యమంత్రిపై మున్సిపల్ కార్మికుల ఆగ్రహం ◆ జిల్లా వ్యాప్తంగా నిరసన దీక్షలు



హిందూపురంలో చెవిలో పూలు పెట్టుకుని, చేతిలో చిప్పలు పట్టుకుని నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-హిందూపురం

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా వ్యవహరించి చెవిలో పూలు పెట్టారని మున్సిపల్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గురువారం నాడు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. హిందూపురం పట్టణంలో సిఐటియు నాయకులు, పారిశుధ్య కార్మికులు ఇందిరా పార్కు నుంచి మున్సిపల్ కార్యలయం వరకు చెవిలో పూలు, చేతిలో చిప్ప పట్టుకుని వినుత్నంగా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైటాయించి రిలేదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టన కార్యదర్శి నరసింహప్ప మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చారన్నారు. వీటితో మరిన్ని ఎన్నికల హామీలు ఇచ్చారన్నారు. అధికారం చేపట్టి నాలుగున్నరేళ్ళు అవుతున్నా ఒక్క హామీ కూడా ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ ఏడు ప్రకారం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాల్సి ఉండగా అన్ స్కిల్ వేతనాలు ఇస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ అమలు ఊసే లేదన్నారు. సకాలంలో యూనిఫాం, రక్షణ పరికరాలు, పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. రెగ్యులర్ కార్మికులకు, గత రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవ్‌లు ఇవ్వడం లేదన్నారు. పట్టణాన్ని సుందరీకరణ చేయడానికి, కోవిడ్ సమయంలో, గార్బేజ్ కోసం అదనంగా కార్మికులను తీసుకున్నారని, వారికి కనీస వేతనాలు అమలు చేయకుండా, అవుటోసోర్సింగ్ కార్మికులుగా గుర్తించకుండా చాలీచాలని వేతనాలతో శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులను ఆప్కాస్ నుంచి తొలగించి 010 పద్ధతి ప్రకారం వేతనాలు అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కోవిడ్‌లో తీసుకొన్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. క్లాప్ ఆటో వర్కర్లకు జీవో నెంబర్ ఏడు ప్రకారం రూ.18500 అమలు చేయాలన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించి ఇచ్చిన హామిలను నెరేర్చాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే దశల వారి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆనంద్, నరసింహమూర్తి, మంజునాథ్, నరసింహమూర్తి, రామచంద్రప్ప, రామాంజినప్ప, చంద్ర, పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గురువారం చేపట్టిన రిలే దీక్షలో మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఈ దీక్షలు జరుగుతాయన్నారు. అప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోతే దశలవారీగా పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామయ్య, నాగార్జున, వెంకటేశు, సాయి, కేశవ, రామంజి, ఇంజినీరింగ్ నాయకులు రమణ, నాగరాజు, కుళ్లాయరెడ్డి, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, సాయిలత, నారాయణమ్మ పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : మున్సిపాలిటీలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు, రైతుసంఘం నాయకులు కార్మికులతో కలిసి రెండురోజుల పాటు రిలేనిరాహారదీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆదినారాయణ. ఆయూబ్ ఖాన్, రైతుసంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సీనియర్ నాయకులు ఎస్‌హెచ్.బాషా, డివైఎఫ్ఎస్ఐ నాయకులు బాలాజీ, షెక్షావలి, కార్మికసంఘం నాయకులు బాబు, చెన్నకేశవులు, పుల్లన్న, ప్రసాద్, పెద్దక్క, నరసమ్మ, పెద్దక్క, వెంకటేష్ పాల్గొన్నారు.





పుట్టపర్తి, ధర్మవరంలో నిరసన దీక్షలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కార్తీక్

'ఓటరు' పరిశీలనలో వాలంటీర్లు పాల్గొనవద్దు

సబ్ కలెక్టర్ కార్తీక్

ప్రజాశక్తి -పెనుకొండ

బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలిస్తారని, అందులో ఎట్టి పరిస్థితులో వార్డు, గ్రామ వాలంటీర్లు పాల్గొనకూడదని సబ్ కలెక్టర్ కె.కార్తీక్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రతి బూత్ స్థాయికి తమ పార్టీలకు ప్రాతినిధ్యం వహించే బిఎల్ఎ(బూత్ స్థాయి ఏజెంట్లు)లను నియమించుకో వచ్చు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఎన్నికల నమోదు అధికారి, పెనుకొండ సబ్ కలెక్టర్ అధ్యక్షతన సబ్ కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి విధి విధానాలను తెలప డంతో పాటు దిశా నిర్దేశం చేశారు. ఓటరు పరిశీలనను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన వారి తొలగింపు, వివాహా నంతరం శాశ్వతంగా ఊరు విడిచి వెళ్లిన వారు, ఓటరు జాబితాలో తప్పుల సవరణ చేపట్టారు. సమావేశంలో కాంగ్రెస్, వైసిపి, టిడిపి, బిజెపి, సిపిఎం, సిపిఐ తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో సిబ్బంది కొరత

ప్రజాశక్తి-రొళ్ల



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ వ్యవస్థ రొళ్ల మండలంలో అస్తవ్యస్తంగా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు అక్కడికక్కడే పరిష్కరించాలనే ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి 11 రకాల సిబ్బందిని నియమించారు. అందులో పంచాయితీ సెక్రటరీ గ్రేడ్-4, విఆర్ఒ, వెల్ఫేర్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, హెల్త్, వెటర్నరీ అసిస్టెంట్లు, జూనియర్ లైన్‌మెన్, గ్రామ సర్వేయర్, మహిళా పోలీసు, సహాయకులను కేటాయించారు. అయితే ఏ సచివాల యంలో కూడా పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించలేదు. ఒకరు ఇద్దరు సిబ్బందిని నియమించినా వారు కూ డా బదిలీపై వెళ్లడంతో వారి స్థానాల్లో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం సచివాల యానికి వచ్చిన ప్రజలు నిరాశగా వెనుతిరుగుతున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని 11 పంచాయతీలకు గానూ 3 కార్యదర్శులను నియమించారు. దీంతో ప్రజలు సకాలంలో పంచాయతీ కార్యదర్శిని కలిసి సమస్యలు విన్నవించుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు వివిధ భాగాలకు సంబంధించిన సిబ్బంది ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియక ప్రజలు ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే విషయం పై పలుమార్లు ఎంపిడిఒతో చర్చించగా సచివాలయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించకపోవడంతో ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు ఇబ్బందిగా మారిందని తెలిపారు.

పిఎంకిసాన్‌కు నమోదు చేసుకోండి

రొళ్ల : స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో పిఎం కిసాన్ కోసం నమోదు చేసుకోవాలని ఎఒ రాజ్య లక్ష్మి సూచించారు. ఈకెవైసి చేసుకోని రైతుల కోసం శుక్రవారం(నేడు) స్థానిక ఎఒ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, అందులో మండల పరిధిలోని ఆర్‌బికె సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ సూచించారు.

గంజాయి ముఠా గుట్టు రట్టు

ఐదుగురు బీహారీల అరెస్టు

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఐదుగురు బిహార్ వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 825 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు.. అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం అందడం తో ఎస్పీ ఆదేశాల మేరకు పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరా ఆధ్వర్యంలో గురువారం దాడులు చేసి గంజాయి ముఠా గుట్టును రట్టు చేసినట్లు తెలిపారు. బిహార్ రాష్ట్రానికి చెందిన మాధవ్‌కుమార్, బిషల్, గౌతమ్‌కుమార్, రామ్‌ప్రీత్‌దాస్, మనీష్‌కుమార్ అలియాస్ ప్రకాష్‌శర్మ పాలసముద్రం క్రాస్‌లోని ఓ ప్రయివేట్ కంపెనీలో పని చేస్తున్నా రు. వీరిలోని మాధవ్‌కుమార్, మనీష్‌కుమార్ బెంగళూరులోని వారి స్నేహితుడు చోటాభీమ్ నుంచి గంజాయి కొనుగోలు చేసేవారు. ఆ తర్వాత ఇక్కడ ఉన్న వారి ముగ్గురి స్నేహితులతో కలిసి పెనుకొండ ప్రాంతం లో పలువురికి విక్రయించేవారు. ఈ నేపథ్యంలో ముఠా సభ్యులు గురువారం పాలసముద్రం క్రాస్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే వారి నుంచి 825 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని, పెనుకొండ జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.



గంజాయి ముఠా సభ్యుల వివరాలు వెల్లడిస్తున్న సిఐ సుబ్బరాయుడు

పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

ఎంఇఒలకు కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎంఇఒలు తరచూ పాఠశాలలను తనిఖీ చేయాలని పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్న భోజనం పథకం, డ్రాప్ అవుట్ పిల్లలు, విద్యా కానుక, నాడు నేడు తదితర అంశాలపై ఎంఇఒలు, హెచ్‌ఎంలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఇఒ రంగస్వామి, జిల్లాలోని ఎంఇఒలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా కనీస మౌలిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిందన్నారు. పాఠశాలల నిర్వహణపై ఎంఇఒలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫలితాలు తక్కువగా రావడానికి సమస్య ఎక్కడ ఉందో గుర్తించాలన్నారు. మడకశిర, సోమల దొడ్డి, బుక్కపట్నం, పరిగి, కదిరి, గోరంట్ల, ముదిగుబ్బ మండలాల ఎంఇఒలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో వివిధ ఫీజులకు సంబంధించిన వివరాలు నోటీస్ బోర్డులో ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థుల సమస్యలపై పోరాటాలకు పిలుపునిస్తే... ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడిందని అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఏ ప్రభుత్వం ఆపలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి అన్నారు. ముందస్తు, అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు అంబేద్కర్ సర్కిల్‌లో గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేస్తు ఇంటర్ బోర్డు కార్యలయాన్ని ముట్టడికి యత్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులను ఎక్కడకక్కడ ముందస్తు అరెస్టులుచేయడం, ధర్నా నిర్వహిస్తున్న నాయకులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం అప్రజాస్వామ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని. జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, నిహాల్, లిఖిత్, రాజు, వీరేష్, బాబా, రంగనాథ్, బాలాజీ, నాగరాజు, గగన్, శ్రీధర్, చిదానంద, కేశవ పాల్గొన్నారు.



అంబేద్కర్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జగన్‌ను మరోమారు సిఎం చేయడమే ధ్యేయం

రాష్ట్ర వాల్మీకీ, బోయ కార్పొరేషన్ ఛైర్మన్ రామచంద్ర

ప్రజాశక్తి -పెనుకొండ

జగన్‌ను మరోమారు సిఎం చేయడమే ధ్యేయమని రాష్ట్ర వాల్మీకి, బోయ కార్పొరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి గురువారం ఉదయం ఆయన బెంగళూరు నుంచి కొడికొండ చెక్ పోస్ట్‌కు చేరుకోగానే ఉమ్మడి జిల్లా వైసిపి నేతలు, వాల్మీకులు ఘన స్వాగతం పలికారు. అలాగే 200కు పైగా వాహనాలతో కొడికొండ చెక్ పోస్ట్ నుంచి సోమందేపల్లి, పెనుకొండ పట్టణాల మీదుగా అమ్మవారిపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమందేపల్లిలో వైఎస్ఆర్, వాల్మీకి మహర్షి విగ్రహాలకు పొగాకు రామచంద్ర పూలమాలలు వేశారు. అనంతరం సోమందేపల్లి వైఎస్ఆర్ కూడలిలో స్థానిక సర్పంచి గంగాదేవి, నాయకులు రామచంద్రను గజమాలతో సత్కరించారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీపుపై పెనుకొండ చేరుకొని అంబేద్కర్, వాల్మీకి, వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చల్లాపల్లి బాబురెడ్డి, వేణు రెడ్డి, నాయకులతో కలిసి రామచంద్రను గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో 56 బిసి కులాల కార్పొరేషన్ కోఆర్డినేటర్ ప్రవీణ్, నాయకులు శ్రీనివాసులు, ముద్రగప్ప లక్ష్మీనారాయణ, నాగముని, అంజలి, రాప్తాడు మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పరిగి ప్రభాకర్, జయరాం, దిలీప్ రెడ్డి, సంజీవరెడ్డి, కళ్యాణ్,వాల్మీకి నటేష్, నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సంఘం నాయకులు, వాల్మీకులు, తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి

ప్రజాశక్తి -పెనుకొండ

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మునిమడుగు గ్రామంలో మహాశక్తి చైతన్య ప్రచార రథాన్ని భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ఇంచార్జ్ బి. కె. పార్థసారథి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మునిమడుగు చిన్న వెంకటరాముడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బి. కె. పార్థసారథి మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి ఆహర్నిలు కషి చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల ఎదుగుదలకు వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడం కోసం మహా శక్తి కార్యక్రమం ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గం అధ్యక్షురాలు అనసూయమ్మ, బేబీ, నాగమణి, అనురాధ, గాయిత్రి, జిల్లా అధికార ప్రతినిధులు రొద్దం నర్సింహులు, రఘు, జీవీపీ నాయుడు, చిన్నప్పయ్య, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, రవిశంకర్, సిద్దయ్య, రామలింగ నాయుడు, నరేంద్ర, చంద్ర,జావీద్, నాగరాజు, అదిశేషు,రమేష్ నాయుడు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించిన రైతు సంఘం సిపిఎం నాయకులు

రైతుసంఘం ఆధ్వర్యంలో వంటావార్పు

తనకల్లు : మండల పరిధిలోని సర్వేనెంబర్ 793లో ఇళ్లస్థలాల కోసం భూపోరాటం చేసి జెండాలు పాతిన నాయకులు, పేదలు గురువారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి నిరుపేదలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, ఇళ్ల పట్టాల కోసం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో ప్రభుత్వ భూమిలో గుడిసెలు ఏర్పాటు చేసుకొని అక్కడే వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇంటి పట్టాను మంజూరు చేయాలని లేకపోతే దశల వారి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివన్న, వివి. రమణ, ఎస్వీ రమణ, ఒంటెద్దు వేమన్న, నిరుపేదలు పాల్గొన్నారు.

తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-మడకశిర

తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సుజాత అధ్యక్షతన "తెలుగు భాష రక్షణ-మన బాధ్యత" అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు మానస మాట్లాడుతూ ద్రావిడ భాష కుటుంబం నుంచి వచ్చిన తెలుగు భాషకు చాలా ప్రాధాన్యత ఉందని, మన తల్లిని ఎలా గౌరవి స్తామో, తెలుగు భాషను కూడా గౌరవించాలన్నారు. సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి మాట్లాడుతూ ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలుగు భాషకు ప్రాముఖ్యత కొరవడిందన్నారు. దేశమంతా ఒకే భాష హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని అడ్డుకోవాలన్నారు. ప్రధాన వక్త డాక్టర్ శివన్న మాట్లాడుతూ తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. సదస్సులో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

పెనుకొండ : బాపట్ల జిల్లాలో ఈ నెల 19వ తేదీ జరిగిన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా రమేష్‌ని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ, సిఐటియు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ, స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మవరం క్రీడాకారులు

ధర్మవరం టౌన్ : తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం పట్టణంలో జరిగే ఎనిమిదవ ఏపీ రాష్ట్ర సబ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదాయత్తుల్లా, కోచ్ సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లాలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారని, అనంతపురం జిల్లా జట్టులో ధర్మవరం పట్టణ బాలికలు నిక్యా, కేజీయ స్థానం సంపాదించుకున్నారన్నారు. వీరు ఈనెల 17వ తేదీన అనంతపురం జిల్లాలో ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపించి ఎంపికైనట్లు చెప్పారు. వీరు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల మేడాపురం రామిరెడ్డి, జయ చంద్రారెడ్డి, హిదయతుల్లా, కోచ్ సంజయ్ హర్షం వ్యక్తం చేశారు.



ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ నాయకులు

విఆర్ఎల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



ఒడిసిలో విఆర్ఎల నిరసన దీక్ష



రిలే దీక్షలో మాట్లాడుతున్న హిందూపురం పట్టణ కార్యదర్శి నరసింహప్ప

ప్రజాశక్తి - కొత్తచెరువు

విఆర్ఎల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విఆర్ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్. పెద్దన్న విమర్శించారు. విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం చేపట్టిన రిలే దీక్షలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన విఆర్ఎల కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాల కింద విఆర్ఎలుగా నియమించాలన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఎలుగా గుర్తించాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా 20వేల మందికి పైగా విఆర్ఎలు సేవలు అందిస్తున్నారన్నారు. విఆర్ఎల సమస్యల పట్ల పాలకుల నిర్లక్ష్యం తగదని అన్నారు. విఆర్ఎల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు శివప్రసాద్, సాయి బాబు, గంగాధర్, చిన్నయ్య, నారాయణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు

నల్లమాడ : దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో మండలంలోని విఆర్ఎలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. విఆర్ఎల మండల అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పలువురు నాయకులు మాట్లాడారు. విఆర్ఎ విధినిర్వహణ సమయంలో మృతిచెందితే ఆ కుటుంబంలో ఓ వ్యక్తికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిఎతో కూడిన వేతనం ఇవ్వాలని, అర్హులైన విఆర్ఎలకు ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా వీఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి ప్రసాద్, మహబూబ్‌బాషా, నారాయణమ్మ, నాగప్ప, మురళీమోహన్, హైదర్‌వలీ, రామాంజనేయులు, ఆనంద్, జిలాన్ భాష, మని పద్మ, బాషా తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని విఆర్ఎలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

హిందూపురం :విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నరసింహప్ప, మాట్లాడుతు జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు జగదీష్, విఆర్ఎల సంఘం కార్యదర్శి లక్ష్మీనరసప్ప, గంగప్ప, నారాయణప్ప, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని విఆర్‌లు గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ విఆర్ఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రమణ, లక్ష్మీనారాయణ , కుళ్లాయప్ప, శ్రీరాములు, విఆర్ఎలు రంగప్ప, సోము, కొండప్ప, నరసింహులు, అల్లాబకాష్, రామప్ప, అశ్విని, కవిత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : విఆర్ఎల సమస్యల పరిష్కారానికి దశల వారీగా ఆందోళనలు చేస్తున్నట్లు విఆర్ఎల సంఘం నాయకులు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే స్కేల్ అమలు, అర్హులకు విఆర్ఒ, అటెండర్, వాచ్‌మెన్లుగా పదోన్నతులు, వేతనాల పెంపు, తదితర విఆర్ఎల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని, లేకపోతే దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అందులో భాగంగా ఈ నెల 20, 21 తేదీల్లో మండల కేంద్రాల్లో దీక్షలు, ఆగస్టు 7, 8 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద దీక్షలు, 23, 24 తేదీల్లో విజయవాడలో రాష్ట్ర స్థాయి దీక్షలు, 25వ తేదీ 'జగనన్నకు నేరుగా చెబుదాం' పేరుతో చలో విజయవాడకు పిలుపునిచ్చామని తెలిపారు. కార్యక్రమంలో అంజనప్ప, సుబ్బరాయుడు, నరసప్ప, గోవిందప్ప, తిమ్మయ్య, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టగా సిఐటియు నాయకులు మద్దతు పలికారు. అనంతరం తహశీల్దార్ మున్వర్‌వలికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ విఆర్ఎకు ఇచ్చిన హామీలను సిఎం జగన్ తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు, విఆర్ఎలు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన కార్యక్రమంలు చేపట్టారు. విఆర్ఎలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులకు పదోన్నతులు ఇవ్వాలని, నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో విఆర్ఎలు రామప్ప, రామలింగ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన కమిషన్ సభ్యులు

పుట్టపర్తి రూరల్ : రెండు రోజుల పర్యటనలో బాగంగా శ్రీ సత్య సాయి జిల్లాకు వచ్చిన ఎపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం జిల్లా ఎస్పీని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు కుమారి త్రిపర్ణ ఆదిలక్ష్మి, బత్తుల పద్మావతి తదితరులు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ .మాధవ్ రెడ్డిని కలిసి జిల్లా వ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన చర్యలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.విష్ణు, సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ రామలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల వెరిఫికేషన్‌లో టిడిపి ప్రతినిధులకు అవకాశం కల్పించండి

ముదిగుబ్బ : మండలంలో పోలింగ్ బూత్‌ల వారిగా జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులకు భాగస్వాములు చేయాలని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్ కోరారు. ఈ మేరకు ఆయన తన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి యాదవ్ , నారాయణస్వామి , కిరణ్, గోనుగుంట్ల సూరి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

బత్తలపల్లి : మండలంలోని అప్పరాచెరువు గ్రామానికి చెందిన గంగులప్ప వ్యవసాయ పనులు, బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం బేల్దారి పనికి వెళ్లిన గంగులప్ప (61) గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే ధర్మవరం ఆసుపత్రికి ఆటోలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. వైసిపి అభిమాని అయిన గంగులప్ప మృతివార్త తెలుసుకున్న ఎంపీపీ త్రివేణి, సర్పంచి శారదమ్మ, వైసిపి మండల కన్వీనర్ బయపరెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు వెంకటరంగారెడ్డి, ఈశ్వరయ్య తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రతిభా విద్యార్థికి చేయూత

నల్లచెరువు : మండల పరిధిలోని దామవాండ్లపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తిరుపాల్ కుమారుడు జశ్వంత్, ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపర్చి మెడిసిన్ సీటు సాధించాడు. విషయం తెలుసుకున్న కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, అతని చదువు కొరకు ఇచ్చిన మాట ప్రకారం ఖర్చుల నిమిత్తం 50వేల రూపాయలను అం దజేశాడు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్, మోపురి శెట్టి చంద్రశేఖర్, నల్లచెరువు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన పద్మావతిది పేదకుటుంబం కొడుకుకు మగ్గం సరిగ్గా జరగకపోవడంతో, ఏ పని దొరకక ఇంట్లోనే ఉండేవాడు. ఈ నేపథ్యంలో తల్లికి వచ్చే పెన్షన్ డబ్బుతో 15వందల రూపాయలు బాడిగకు, మిగిలినది తిండికి మందులకు వాడుకునేవారు. కుటుంబపోషణ భారంగా ఉండటాన్ని తెలుసుకున్న స్తానికులు తారక్ చేయూత ట్రస్టుకు సమాచారమిచ్చారు. దీంతో ట్రస్ట్ వ్యవస్థాపకుడు రామాంజి తన సభ్యులతో కలిసి బుధవారం రాత్రి పద్మావతి కుటుంబానికి మూడునెలలకు సరిపడే నిత్యావసర సరుకులతో పాటు మందులు పంపిణీ చేశారు. మున్ముందు కూడా మీ కుటుంబానికి అండగా ఉంటామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటేష్, నవకుమార్, రమేష్, ముత్యాలు, తుకారాం, వేణు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా వార్షికోత్సవం

ధర్మవరం టౌన్ : ధర్మవరం బ్యాంకు అఫ్ బరోడా 116 వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ ఇ. బడేసాబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ తమ బ్యాంకు ప్రగతి గురించి వివరించారు. ఖాతాదారుల సహకారం తో ధర్మవరం బ్రాంచ్ అభివృద్ధి పథంలో నడుస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గొట్లూరు అనాధ ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, చాపలు, వంట సరుకులు, బియ్యం ప్యాకెట్, పండ్లు, బ్రెడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మేనేజర్ ఎమ్. వెంకటేష్, క్రెడిట్ ఆఫీసర్ డి. హెబ్సిబా, ఆఫీసర్ ఎస్. వెంకటకృష్ణ, బి. దినేష్, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

బత్తలపల్లి : ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సౌజన్యకుమారి కోరారు. గురువారం మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో ఉపాధిహామీ పనులపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పని ప్రాంతాల్లో ఏమైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, సర్పంచి గుజ్జల రమాదేవి, ఎంపీటీసీ సుజాత, ఫీల్డ్‌అసిస్టెంట్లు రవితేజ, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

బుక్కపట్నం : ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ధూపంపల్లిలో పర్యటించిన ఆయన సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొని మురుగునీరు లేకుండా జాగ్రత్త పడుతూ దోమలను నివారించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ సెంటర్, పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గురువారం విద్యార్థులకు రక్తహీనత రాకుండా ఐరన్ మాత్రలు పంపిణీ చేయాలని వైద్య సిబ్బంది వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మమత, వైద్య సిబ్బంది మురళి గౌడ్, సుమలత, శాంతి, రాధా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చిలమత్తూరు : మండల పరిధిలోని కోడూరు తోపు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కోడూరుకు చెందిన నారాయణప్ప ప్యాసెంజర్ జీపు లో పెనుకొండ నుండి కోడూరు వైపునకు వస్తుండగా కోడూరు తోపు మలుపు వద్ద వెనుక వైపు నుండి కియో కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నారాయణప్పకు కాలు విరిగింది. అంబులెన్స్ సహాయంతో చిలమత్తూరుకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు.

చోరీ కేసు ఛేదింపు

ఇద్దరు అరెస్టు, రూ.80వేలు, కారుస్వాధీనం

ధర్మవరం టౌన్ : మండలంలోని రావులచెరువులో జరిగిన చోరీకేసులో ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి నుంచి రూ.80 వేల నగదు, దొంగలు వాడిన కారు స్వాధీనం చేసుకున్నామని రూరల్ ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 7వ తేదిన రావులచెరువు గ్రామానికి చెందిన ఆదినారాయణ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాను పగలగొట్టి రూ.80వేలు నగదు ఎత్తుకెళ్లారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మండలంలోని చిగిచెర్ల గ్రామం వైపు వెళ్లే గొల్లపల్లి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానంగా సంచరిస్తుండటంతో వారిని పట్టుకుని విచారించగా చోరీ కేసు బయటపడింది. దీంతో నిందితులైన ధర్మవరంలోనికేతిరెడ్డికాలనీకి చెందిన రామాంజినేయులు, శాంతినగర్‌కు చెందిన శేషమణికుమార్‌ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.80వేలు నగదును స్వాధీనం చేసుకోవడంతో కారును సీజ్ చేశారు. గొట్లూరుకు చెందిన మరో నిందితుడు గణేష్‌ను అరెస్టు చేయాల్సి ఉందని ఎస్ఐ వివరించారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

కొత్తచెరువు : మండలంలోని కంబాలపర్తి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి తమ కుమార్తె ప్రియదర్శిని కనిపించటం లేదని కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు కుమార్తె ప్రియదర్శిని అనంతపురంలోని వివేకానంద ప్రయివేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోందన్నారు. ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో అనంతపురం వెళ్లడానికి కొత్తచెరువు బస్టాండ్ కూడలికి తన కూతురుతో కలసి చేరుకున్నానన్నారు. ఈ సందర్భంగా బుక్ స్టాల్ వద్దకు పుస్తకాలు తీసుకురావడానికి తాను వెళ్ళగా తమ కుమార్తె అదృశ్యమైందన్నారు. దీంతో ఎస్ఐ లింగన్నకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

పుట్టపర్తిరూరల్:బాల్య వివాహ వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకలించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం, ఆదిలక్ష్మి త్రిపర్ణ, పద్మావతి పేర్కొన్నారు.గురువారం ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలోఐసిడిఎస్ ప్రోజెక్ట్ డైరెక్టర్ ఎస్.లక్ష్మి కుమారి,జిల్లా చైల్డ్ డెవలప్మెంట్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 2022-23 వ సంవత్సరంలో నమోదైన బాల్యవివాహాలపై పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులు తీసుకున్న చర్యలు తదితర వాటిపై వాటిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇస్లామిక్ నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

ఇస్లామిక్ నూతన సంవత్సర మొహర్రం వేడకలను గురువారం పట్టణంలో ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రహమత్ పురం డెయిరీ సర్కిల్ లో రహమత్ పురం సున్నీ జమాత్ కమిటీ, అల్ మోమిన్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో మహబూబ్ దౌలా అధ్యక్షతన మొహర్రం ఇస్లామిక్ నూతన సంవత్సరం గుర్తుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పెనుకొండ బాబయ్య స్వామి వంశీకులు పీర్ సయ్యద్ రహమాన్, మౌలానా షాహిద్ రజాలు మొహర్రం విశిష్టత గూరించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నగారా, ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్, షబ్బీర్, మున్నా, షౌకత్, తౌసిఫ్, నహిద్, యూసుఫ్, బాబా, ఆజాద్, అజ్మతుల్లా, సైపుల్లా, నజీర్, హబిబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒల పనితీరుపై కమిషన్ సభ్యుల ఆగ్రహం

బుక్కపట్నం :సత్య సాయి జిల్లాలోని ఎంఇఒల ల పనితీరు పై ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం, ఆదిలక్ష్మి, పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా శిక్షణ కేంద్రంలో జిల్లాలోని ఎంఇఒలతో బాలల హక్కులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు అడిగిన వాటికి ఎంఇఒలు సరైన సమాచారం ఇవ్వకపోవటంతో సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన లేకుండా సమావేశంలో పాల్గొనడంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. బాలల హక్కుల కమిషన్‌కు ఒక గుర్తింపు ఉందని ఇలాంటి సమావేశానికి పూర్తి వివరాలతో రాకపోవడం అదేవిధంగా అడిగిన ప్రశ్నలకు సరైన జవాబులు ఇవ్వకపోవటం సరైంది కాదన్నారు. కమిషన్ అంటే హైకోర్టుతో సమానమని ఇలాంటి సమావేశానికి ప్రణాళికతో రాకపోవడం తగదని అన్నారు. అదేవిధంగా లేపాక్షి మండల పరిధిలో జ్యోతిబాపూలే పాఠశాలలో జరిగిన విషయాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో డీఈవో మీనాక్షి, జిల్లా శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ రామకృష్ణ, జిల్లాలోని ఎంఇఒలు పాల్గొన్నారు.

పిఎం కిసాన్ ఈకేవైసీని పూర్తి చేస్తాం

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

పిఎంకిసాన్ ఈకేవైసీ పక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డికి వివరించారు. గురువారం అమరావతి నుంచి ముఖ్య కార్యదర్శి పలు అంశాలపై సమీక్షించారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, రీ సర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ, టవర్లకు భూసేకరణ, వ్యవసాయం, పశు సంవర్ధక, డైయిరీ అభివద్ధి, హౌసింగ్ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ, జగనన్నకు చెబుదాం, అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే సకాలంలో పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు త్వరగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, డిఆర్ఒ కొండయ్య, సిపిఒ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, వ్యవసాయ అధికారి సుబ్బారావు, రీ సర్వే, భూ రికార్డుల ఏడీ రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, ద్వామా పీడీ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు మొదటివారం వరకు వేరుశనగ సాగుకు అనుకూలం

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

వేరుశనగ పంట ఆగస్టు మొదటి వారం వరకు విత్తుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వర్షధార పంట అయిన వేరుశెనగ ఈ నెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారం వరకు విత్తుకోవచ్చున్నారు. జిల్లాలో 2.84 హెక్టార్ల భూమి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 50 వేల హెక్టార్లలో వేరుశనగ పంట సాగు చేశారన్నారు. ప్రభుత్వపరంగా ఈ ఖరీఫ్ సీజన్ లో 95 వేల టన్నుల విత్తన కాయలను 1,10,833 మంది రైతులకు సబ్సిడీపై పంపిణీ చేశామన్నారు. సాధారణంగా జులై నెలలో వేరుశనగ పంటను సాగు చేస్తే మంచి దిగుబడి ఉంటుందని రైతులు భావిస్తారన్నారు. అయితే రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ జిల్లా వ్యాప్తంగా తక్కువ వర్షపాతమే నమోదు అయిందన్నారు. ఈ నెలాఖరు లోపు వర్షాలు కురిస్తే పంట పెట్టడానికి అవకాశం ఉందన్నారు. ఆగస్టు మొదటి వారం లోపు సమయం ఉందన్నారు. ఆ తర్వాత కంది, ఉలవ, అలసంద, జొన్న పంటలు వేసుకోవచ్చన్నారు. వాటిని కూడా ప్రభుత్వం సబ్సిడీపైనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదునులో వేరుశనగ పంట సాగుకు వర్షాలు పడకుంటే ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న దీపిక



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

ధర్మవరం టౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పట్టణ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆర్డీవో తిప్పే నాయక్,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రకటించిన షెడ్యూల్ తేదీలలో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఇచ్చిన షెడ్యూల్ తేదీలలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

కొత్తచెరువు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మండల స్పెషల్ ఆఫీసర్ శివరంగ ప్రసాద్ తెలిపారు కొత్తచెరువులోని నాలుగవ సచివాలయం వద్ద జగనన్న సురక్షిత పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, సర్పంచి రాధా నాగరాజు, వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, మటన్ శంకర్, ఎల్లప్ప, బళ్లారిబాబు, కార్యదర్శి గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల పరిధిలోని సోమయాజులపల్లి సచివాలయ పరిధిలోని మునగలవారిపల్లి, కత్తి వారి పల్లి, ఎనుములవారి పల్లి, గ్రామాలలో గురువారం నిర్వహించిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మల్లమీదపల్లి సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హమీద్‌బాషా, ఎంపిడిఒ యాదవేంద్ర తదితర అధికారులతో పాటు ఎంపిపి జగన్మోహన్, వైసీపీ మండల కన్వీనర్ పో ఒడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం : జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని వైసిపి సమన్వయ కర్త దీపిక అన్నారు. గురువారం పట్టణంలో పలు వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి సమన్వయ కర్త దీపిక, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బలరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి సమన్వయ కర్త దీపిక మాట్లాడుతు ప్రజలకు అవసరమైన సేవలు అందించే ఇలాంటి కార్యక్రమాలతో వైసీపీ ప్రభుత్వం గొప్ప చరిత్ర సృష్టించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షాజియా, పార్వతి, గిరీష్, శివ, ఆషిఫ్‌వుల్లా తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి :జగనన్న సురక్ష కార్యక్రమంలో సంక్షేమ పథకాల అమలులో అర్హులకు న్యాయం జరుగుతుందని ఎంపీపీ త్రివేణి అన్నారు. గురువారం మండలంలోని డిచెర్లోపల్లి గ్రామ సచివాలయంలో నల్లబోయనపల్లి, డి.చెర్లోపల్లి పంచాయతీ ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. సర్పంచి గుజ్జల రమాదేవి అధ్యక్షత జరిగిన ఆ గ్రామసభలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఎంపీటీసీ సుజాత, ఎంపీడీవో సౌజన్యకుమారి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, మాజీ డైరెక్టర్ గుజ్జల ముసలయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామన్నారు. అనంతరం 1300 ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ :'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను అందించి రికార్డుగా సృష్టిస్తోందని ఎమ్మెల్యే శంకర్ నారాయణ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పరిపాలనను ప్రజల వద్దకు చేరువ చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ది అందజేయడమే లక్ష్యంగా వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం చరిత్ర సష్టిస్తోందన్నారు. ఆయనతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

గోరంట్ల రూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జగనన్న సురక్ష' అని అధికారులు పేర్కొన్నారు. మండల పరిధిలోని వడిగేపల్లి సచివాలయంలో గురువారం 'జగనన్న సురక్ష' గ్రామసభ నిర్వహించారు. తొలుత గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయం పరిధిలో వివిధ సేవల కోసం నమోదు చేసుకున్న ప్రజలకు ప్రత్యేకాధికారితో పాటు ఎంపిడిఒ రఘునాథగుప్తా, వ్యవసాయ అధికారి మునికృష్ణ, సర్పంచి నరసింహమూర్తి, వైస్ ఎంపిపి నాగభూషణరెడ్డి, జడ్పిటిసి పాలే జయరాంనాయక్ ఉచితంగా సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కసిరెడ్డి నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గహసారదులు, ప్రజలు, వార్డ్ సభ్యులు పాల్గొనడం జరిగినది.

కనగానపల్లి : 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపిడిఒ అలివేలమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని దాదులూరు సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఈఒఆర్‌డి అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మనోహర్, వైస్ ఎంపిపి నరసింహారెడ్డి, కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల : మండల పరిధిలోని ఎం.రాయపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మడకశిర నుంచి రొళ్ల మీదుగా ఎం.రాయపురం, అలాగే మడకశిర నుంచి గుడిబండ మీదుగా ఎం.రాయపురం బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామిని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మురళీమోహన్. డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపిడిఒ అజాద్, ఈఓఆర్‌డీ కృష్ణప్ప, ఏఓ రాజ్యలక్ష్మి, సర్పంచి నరసింహప్ప, జెసిఎస్ కన్వీనర్ నాగేంద్ర, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, సోషల్ మీడియా కోకన్వీనర్ చిత్త యాదవ్, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

పెనుకొండ : మండల పరిధిలోని మావటూరు గ్రామంలో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఎంపిడిఒ శివశంకరప్ప, సర్పంచి పిజె నాగరాజు, ఎంపిటిసి శివయ్య పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పుష్పం సుధాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసింహారెడ్డి సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి బత్తలపల్లి

మండలానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, మాజీ సమితి అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంసీ నరసింహా రెడ్డి సేవలు ఆదర్శనీయమని స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ,అగ్రి అడ్వయిజర్ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, ఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు పేర్కొన్నారు. నరసింహారెడ్డి వైకుంఠ సమారాధన వేడుకలను ఆయన కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు గురువారం నిర్వహించారు. గురువారం మండలంలోని ఈదుల ముస్టూరు గ్రామంలో ఎంసీ నరసింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు నరసింహారెడ్డి అందించిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు ఓబిరెడ్డి, నరసింహారెడ్డి, చిన్న నరసింహారెడ్డి, ఎంపీటీసీ రేణుక రెడ్డి తదితరులతో పాటు ఎంపీపీ బగ్గిరి త్రివేణిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, తోపుదుర్తి ఆత్మా రామిరెడ్డి, సర్పంచులు గోపీనాథ్, జయచంద్రారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, భక్తవత్సలంనాయుడు, సురేంద్రనాయుడులతో పాటు మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు


ఇస్మాయిల్‌కు మద్దతు తెలుపుతున్న మైనార్టీలు

మైనార్టీలకు అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి కదిరి అర్బన్

వచ్చే ఎన్నికల్లో కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్‌ను మైనార్టీ వర్గానికి చెందిన నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్‌కు కేటాయించాలని మైనార్టీ సోదరులు కోరారు. గురువారం పట్టణ పరిధిలోని అడపాల వీధిలో ఉన్న ఖుబా మజీద్ ఆవరణంలో మైనార్టీలు సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావము నుంచి జెండాను మోసి, జగన్ జెండాను జనాలకి పరిచయం చేసిన నాయకుడు ఇస్మాయిల్ అని అన్నారు. ఇలాంటి వ్యక్తికి రాబోవు ఎన్నికల్లో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్టు ఇస్తే ఆయనను గెలిపించి అసెంబ్లీలోకి పంపడం మా బాధ్యతని అని అన్నారు. ఈ సమావేశంలో దాదాపు 800 మంది మైనార్టీ సోదరులు ఎస్ఎండి ఇస్మాయిల్ కు వైసీపీ అభ్యర్థి టికెట్ ఇవ్వాలని అధిష్టానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇస్మాయిల్ సాహెబ్, ముఫ్తీ నిసార్ సాహెబ్, హఫీజ్ లు, మత పెద్దలు, మత గురువులు, ప్రభుత్వ ఖాజీ లు, ఆర్టీసీ మైనార్టీ అసోసియేషన్ నాయకులు , పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు గ్రామానికి చెందిన రైతుల పంటపొలాలను ఎడిఎ సనావుల్లా గురువారం పరిశీలించారు. గ్రామానికి చెందిన కృష్ణవేణమ్మ అనే మహిళా రైతు సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఆ పంటకు కత్తెర పురుగు ఆశించినందున వెంటనే మందులు పిచికారి చేయాలని సూచించారు.అనంతరం పంటల దిగుబడికి తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ వెంకట బ్రహ్మం, గ్రామ వ్యవసాయ సహాయకురాలు వి. బృందావని రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులదే

పుట్టపర్తి రూరల్: పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత విద్యార్థులపై ఉందని పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని పెడపల్లి ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రిటైర్డ్ ఎంఇఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ఈ ముప్పును తప్పించడానికి ఇప్పటినుంచే ప్రజలు మేల్కొని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర, సుబ్బరాయన పల్లి మహానంద, భాస్కర్ రెడ్డి, డాక్టర్ విక్రమ్, హరికృష్ణ హేమలత తదితరులు పాల్గొన్నారు.

చిత్ర లేఖనంలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో రిలయన్స్ ట్రెండ్స్ నిర్వహించిన చిత్ర లేఖన పోటీల్లో వేణు విద్యావిహార్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాలలో గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉన్నత పాఠశాల స్థాయిలో రాజేష్, భవిష్ రాజ్, సీమా సాదియా, ప్రాథమిక స్థాయిలో తనుశ్రీ, చైత్ర, శ్రీవత్స ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. విద్యార్థులను ఆయనతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.


ప్రతిభా విద్యార్థులతో హెచ్ఎం వేణుగోపాల్, తదితరులు


జయమంగలి నది వద్ద ఇసుక తరలింపును అడ్డుకుంటున్న యువకులు

ఇసుక తరలింపును అడ్డుకున్న యువకులు

ప్రజాశక్తి- పరిగి

మండల కేంద్రంలోని జయమంగళి నది నుండి చేపట్టిన ఇసుక తరలింపును మండల యువకులు గురువారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా భద్రీనాత్ మాట్లాడుతూ రెండు నెలల నుండి ఏడతెరిపి లేకుండా జేపీ కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం ఇసుకను తరలిస్తోందన్నారు. కొడిగెనహళ్లి సర్వే నెంబర్ 2 లో 9.83 ఎకరాల ప్రాంతంలో ఇసుక తరలింపునకు అనుమతులు తీసుకుని సుమారు 30 ఎకరాలకు పైగా ఇసుకను తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ తరలింపును ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలపల్లి నాగేంద్ర, జియావుల్లా, చిన్న పల్లి సురేష్, నేతలపల్లి శివకుమార్, కొడిగెనహళ్లి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యం

కనగానపల్లి : వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో భాగంగా గురువా రం టిడిపి ఆధ్వర్యంలో కనగానపల్లిలో మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరమ న్నారు. కనగానపల్లిలో నాలుగేళ్లలో ఒక్క అభివృద్ధి పనైనా జరిగిందా అని ప్రజలను ప్రశ్నించారు. వచ్చేది టిడిపి ప్రభుత్వ మేనని అధికారంలోకి రాగానే మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పరిటాల సునీతను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు బి.సురేష్‌చౌదరి, చల్లా బాలకృష్ణ, కాసుమూర్తి వెంకటేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల తనిఖీ

లేపాక్షి : గత ఆదివారం పాఠశాల నుంచి వెళ్లిపోయిన విద్యార్థి, ఇటీవల పాఠశాలపై దినపత్రికల్లో వస్తున్న కథనా లపై సబ్‌కలెక్టర్ కార్తీక్ గురువారం స్థానిక మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థి అదృశ్యం, దినపత్రికల్లో వస్తున్న అంశాలపై పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్, సిబ్బందిని ఆరా తీశారు. ముఖ్యంగా శ్రీసత్యసాయి గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు బుధవా రం జరిగిన జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశంలో జిల్లా పరిషత్ సభ్యులు లేవనెత్తిన విషయంపై విచారణ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పాఠశాలలో జరుగుతున్న విషయాలకు సంబంధించి సేకరించిన నివేదికను కలెక్టర్‌కి అందచేస్తానని సబ్‌కలెక్టర్ తెలిపారు.

పొగాకు రామచంద్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - చిలమత్తూరు

వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్రకు చిలమత్తూరు మండలం కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద వాల్మీకి సంఘం నాయకులు గురువారం ఘనస్వాగతం పలికారు. చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తొలిసారి సొంతజిల్లాకు వస్తున్న నేపథ్యంలో మార్గమధ్యంలో కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద రామచంద్రకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా పొగాకు రామచంద్ర మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.


పొగాకు రామచంద్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఓటర్ల జాబితా అవకతవకలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

దొంగ ఓట్లతో అధికారంలోకి రావాలని చూస్తున్నా వైసిపి పట్ల, ఓటరు జాబితా అవకతవకల పట్ల నాయకులు, క్లస్టర్ బూత్ లెవెల్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. గురువారం పట్టణ టిడిపి కార్యాలయంలో పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల క్లస్టర్, బూత్ లెవెల్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ ఈనెల 21 నుంచి నెల రోజులపాటు ఓటర్ల జాబితాపై ఇంటింటి సర్వే జరుగుతుందన్నారు. గ్రామాల్లో టిడిపి శ్రేణులు అప్రమత్తంగా ఉంటూ, ఓటు నమోదుపై దృష్టి పెట్టాలని సూచించారు. దొంగ ఓట్ల నమోదు ఉంటే అభ్యంతరం తెలపాలన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామాంజనేయులు నాయకులు శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, మహమ్మద్ రఫీ, కొత్త పల్లి జయప్రకాష్, అంబులెన్స్ రమేష్, ఆరు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన నియోజకవర్గ పరిశీలకులు

ప్రజాశక్తి - మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబును గురువారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి.శ్రీనివాస్‌మూర్తి, ఇన్‌ఛార్జి టిజి భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తదితర నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిశీలకులు, ఇన్‌ఛార్జిలు ఎప్పటికప్పుడు పార్టీ స్థితిగతులపై పరిశీలించి హై కమాండ్‌కు విషయాలు తెలపాలని సూచించారు.

ఓటరు వెరిఫికేషన్‌లో అక్రమాలకు తావివ్వొద్దు

మడకశిర : ఓటరు వెరిఫికేషన్‌లో అక్రమాలకు తావివ్వకుండా నిర్వహించాలని టిడిపి నాయకులు కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో టిడిపి నాయ కులు పాల్గొని నియోజకవర్గానికి చెందిన బిఎల్ఎలకు సంబంధించిన అఫ్లికేషన్లను అందజేశారు. సమావేశంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్‌సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శులు పుల్లయ్య చౌదరి, రంగయ్యగౌడ్, కౌన్సిలర్ ఉమాశంకర్, ఎంపిటిసి పాండురంగప్ప, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు విశ్వభారతి కరస్పాండెంట్ సన్మానం

ప్రజాశక్తి - మడకశిర

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం విశ్వ భారతి కళాశాల కరస్పాండెంట్ కోట్ల రంగనాథ్ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిని ఘనంగా సత్కరించారు. విశ్వ భారతి జూనియర్ కళాశాల అనుమతుల కోసం ఎమ్మెల్యే అన్ని విధాలా సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం నర్సేగౌడ్, వేణుగోపాల్, నవీన్, అధ్యాపక బందం పాల్గొన్నారు.